14 పేజీలుఅణా: స్థాపితం 1930 R. No. M. 3152

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
(A National Kisan Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 21-2-41 | సంచిక 8

# "జమీన్ రైతు" సోదా!

## 3 రోజులు జరిగింది

—x—

### రామానాయుడు, చుండి జగన్నాధంగార్ల ఇండ్లు కూడా సోదా చేయబడినవి.

శనివారం 3 గం॥ మొదలు సా॥ 6 గం॥ వరకు- పిమ్మట సీలు వేసి, రాత్రి రిజర్వుకాపలాయుంచి తిరిగీ ఆదివారం ఉదయం 7గం॥ మొదలు సా. 6 గం॥ వరకు- పిమ్మట మళ్ళీ సీలువేసి, రాత్రి రిజర్వు కాపలావుంచి - తిరిగీ సోమవారం ఉదయం 7 గం॥ నుంచీ మధ్యాహ్నం 2 గంటల వరకూ జమీన్ రైతు కార్యాలయం సోదా చేయబడినది. స్పెషల్ బ్రాంచి సబిన్స్పెక్టరు, హెడ్ కానిస్టేబిల్, సర్కిల్ఇన్స్పెక్టరు, స్టేషన్ రైటరు కలిసి సోదా చేశారు. కాగితాలన్నిటినీ 'స్తనశల్య' పరీక్షచేశారు.

ఇదంతా యుద్ధ వ్యతిరేక వ్యవహారమేమైనా మా కార్యాలయంలో వున్నదేమోనని పరీక్షించే నిమిత్తమట.

శనివారం షుమారు 2½ గంటలకు పోలీసు లారీలో రిజర్వుకానిస్టేబిల్సుతో నిండా నెల్లూరు జిల్లా పోలీసుసూపరింటెండెంటు గారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు, స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్స్పెక్టరుగారు, జమీన్ రైతు కార్యాలయంవద్దకు వచ్చి జమీన్ రైతు సంపాదకులైన శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగార్కి సర్చి వారంటు చూపించారు. పిమ్మట రామానాయుడుగారి ఇంటికివెళ్ళి దానిని సీల్ చేసుకొనివచ్చారు. ఇంటివద్ద ఆ ఇంటికి సర్చివారంటు కూడా చూపించారు. అక్కడనుంచి తిరిగీ వచ్చి జమీన్ రైతు కార్యాలయంనుండి సహాయసంపాదకులైన శ్రీ చుండి జగన్నాధంగార్ని డి. యస్. పి. గారు తమ కారులో తీసుకొని జగన్నాధంగారింటికివెళ్లారు. పత్రికా కార్యాలయంనుండి జగన్నాధంగారింటి వరకూ, త్రోవలోనూ జగన్నాధంగారింటిముందు అప్పటికే గొప్ప పోలీసుబందోబస్తు చేసివుంచి నది. ఇంటివద్ద డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగారు, రిజర్వుపోలీసులు, హాజరైవుండి నారు. జగన్నాధంగార్కి సర్చివారంటు చూపించి ఇల్లంతా సోదాచేసారు.

జమీన్ రైతు సంపాదకులు రామానాయుడు గారు జగన్నాధంగారికి మద్రాసు మకాంనుండి వ్రాసిన లేఖను - కాంగ్రెసు పాలసీని సమర్ధిస్తూ యం. యన్. రాయిగార్ని విమర్శిస్తూ చుండి జగన్నాధంగారు వ్రాసిన ఒకవ్యాసపు వ్రాతప్రతిని. (పద్యాలు, వ్యాసాలు సత్యాగ్రహ వివరాలు ఏ ఏ పేజీలలో వేయవలసినదీ రామానాయుడిగారికే ఖలోనున్న సంగతులు) పోలీసువారు తీసుకొనివెళ్లారు.

రామానాయుడుగారి ఇంట్లో ఏమీ దొరుక లేదు.

జమీన్ రైతు కార్యాలయంలో కనపడ్డ ప్రతి కాగితాన్ని పరిశీలించి, పరీక్షించి సోదాచేశారు. లేఖపుస్తకాలు, వోచర్ కాయితాల ముక్కలు, చిత్తుకాగితాలు, పాత జమీన్ రైతు, ఇంకా ఇతర దిన, వారపత్రికల కట్టలను, కాగితం అనే వస్తువునల్లా పరిశీలన చేసారు. జమీన్ రైతులో ముద్రింపబడిన వ్యాసముల వ్రాతప్రతులన్నీ అతి సూక్ష్మంగా పరిశోధించారు.

అఖరుకుపోలీసులు తీసుకున్న వాటివివరం—

(1) అరెస్టుచేసి 9 నెలలు శిక్షింపబడిన సత్యాగ్రహి శ్రీ వొక్కా సుబ్బయ్య నెల్లూరు పురవీధులలో బహిరంగంగా పంచినటువంటి- జైల్లో కోర్టువిచారణ జవ్హారిలాల్ నెహ్రూగారిచ్చిన స్టేటుమెంటు అచ్చుప్రతి,- (2) 3-1-41 తేదిగల జమీన్ రైతు సంచికలో ప్రచురింపబడిన శ్రీ చుండి జగన్నాధంగారి "విద్యార్థులు - రాజకీయాలు, నాగపూరు విద్యార్థిసభ సుగపాఠం" యొక్క వ్రాతప్రతి,- (3) రాజమండ్రిలో జరిగిన ఆంధ్రరాష్ట్రీ అస్పృశ్యనివార్ణ మహాసభయొక్క తీర్మానముల వ్రాతప్రతి,- (4) 3-1-41 తేదిగల జమీన్ రైతుపత్రిక,- (5) మద్రాసులో జరిగిన ఆంధ్రవాలంటీర్ క్యాంపులో కాంగ్రెసునాయకులిచ్చిన ఉపన్యాసముల రిపోర్టు కల్గియున్న శ్రీ చుండి జగన్నాధంగారి నోట్ పుస్తకము,- (6) పఠాపా రైతుసభయొక్క రాహుల సాంకృత్యాయన గారి అధ్యక్షోపన్యాసం అచ్చుప్రతి,- (7) తిరువాన్కూరు విద్యార్థిసంఘపు అచ్చు కరపత్రం,- (8) "ఖిల్లాలయములో సప్తాహసేవలు ఎందుకు ప్రవేశించినవి" అనే గుంటూరుజిల్లా కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ అచ్చుకరపత్రం,- (9) నెల్లూరు జిల్లా కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ ఎన్నికల వివరం కల్గిన వార్తా వ్రాతప్రతి,- (10) ఇరువులపాడు రైతాంగవిద్యాలయం కార్యక్రమఅచ్చుకరపత్రం,- (11) నిడుబ్రోలు ఆంధ్ర రైతాంగవిద్యాలయములో శ్రీ కనుపర్తి వెంకటసుబ్బయ్యగారిచే తీసుకోబడిన నోటుపుస్తకం ఒకటి, దానితోకూడ ఆయనకు విద్యాలయంవారిచ్చిన సర్టిఫికేటు. (ఇంటివి ఆయన స్వంత పెట్టెలోనుంచి తీసుకొనిపోబడినవి)

వీటిల్లో యుద్ధవ్యతిరేక సారస్వతమేమీ లేదే! అంటారా? ఆ ప్రశ్న పోలీసువారి నడగండి.

## కాంగ్రెసు జెండా:

—కవికోకిల—

కాంగ్రెసుజెండా, గరువపు జెండా
అంతరిక్షమున ఆడేజెండా
దేశదేశముల దెలిసిన జెండా
ఎగురవేయరన్నా — దాస్యము
తెగులవేయరన్నా

మూడురంగులా ముచ్చటజెండా
భారతపిచులు పట్టేజెండా
చేయిప్రతిమలు పెంచేజెండా
ఎగురవేయరన్నా — దాస్యము
తెగులవేయరన్నా

త్యాగభూమికే తగరేజెండా
మత్తుమాంద్యములు మాపేజెండా
ఆత్మశక్తి బయలాచ్చేజెండా
ఎగురవేయరన్నా — దాస్యము
తెగులవేయరన్నా

సింగపురుండెలు చిదిపేజెండా
కోటికలల దీర్చేజెండా
పశుశక్తికి కలవంచనిజెండా


ఎగురవేయరన్నా — దాస్యము
తెగులవేయరన్నా

పడుముగట్టి మునుపడి వేజెండా
ఓటమిగనుగని పోటరిజెండా
మిత్రలైన ఘనశత్రునిజెండా
ఎగురవేయరన్నా — దాస్యము
తెగులవేయరన్నా

వీరకుమారుల వీతివేజెండా
విశ్వహితము బోధించేజెండా
దేశసేవ గడిపిరిన జెండా
ఎగురవేయరన్నా — దాస్యము
తెగులవేయరన్నా

లోభిని త్యాగినచేసిన జెండా
భోగిని వెరబడమాన్పిన జెండా
భారతదైన్యము బాపేజెండా
కాంగ్రెసుజెండా గరువపుజెండా
ఎగురవేయరన్నా — దాస్యము
తెగులవేయరన్నా

—




## తల్లిప్రేమ

రాజరాజేశ్వరీవారి చిత్రం

భగవంతుని లీలలను ఎవరికి తెలియగలదు? ఆమె ఒకప్పుడు అత్యంత సౌఖ్యవంతమైన కుటుంబ జీవనంలో నుండి ఇప్పుడు విపరీతమైన విషాదభరిత పరిస్థితుల్లో చిక్కుకుని పోయినది. కాని ఆశ ఇంకా ఆమెను విడువలేదు. ఆ ఆశకు కూడా భంగమే కల్గబోతుంది. ఇదే కథ యిప్పటి షూటింగు యీ వారంలో సంగతి. డైరక్టర్ జ్యోతిష్‌సిన్హా చేతిలో వున్నది యీ ఫోటో.

— బులెటిన్.

★

## సినిమాతార్ల పోటీఫలితం

ఒకపత్రికలో ప్రముఖ కాంగ్రెస్ ఓటింగులు వారపత్రిక అందంలోనూ, నటనలోను, నృత్యంలోను, పాటలోను, సినిమాతారలను గురించి ఓటు తీసుకున్నారు. ఆ ఫలితాలు దిగువ వివరింపబడినవి:—

**అందంలో**

1. నసీమ్ (5118 ఓట్లు)
2 కన్నన్‌బాల (3858 ,, )
3 లీలాదేశాయ్ (3441 ,, )
4 దేవికారాణి (3341 ,, )

**నటనలో**

1. మోతీలాల్ (4735 ,, )
2. దేవికారాణి (4573 ,, )
3. లీలాచిట్నీస్ (4558 ,, )
4 కన్నన్‌బాల (4031 ,, )

**నృత్యంలో**

1. లీలాదేశాయ్ (5407 ,, )
2. సాధనాబోస్ (5064 ,, )
3 సితారా (2956 ,, )
4. లీలాచిట్నీస్ (1949 ,, )

**సంగీతంలో**

1. సైగల్ (5123 ,, )
2. శాంతాఆప్టే (4906 ,, )
3. కన్నన్‌బాల (4817 ,, )
4. పంకజ్‌మల్లిక్ (3364 ,, )

మొత్తంమీద (1) కన్నన్‌బాలకు 14,125 (2) లీలాదేశాయికి 13,834 (3) లీలాచిట్నీసకు 12,347 (4) దేవికారాణికి 12,900 ఓట్లు వచ్చినవి.

★

## లీలాచిట్నీసుకు నెల 1కి రు 4000

5, 6 సంవత్సరములకు పూర్వమామె 125 రూపాయల వేతనంగూడ అక్కర్లేదంటుండేది. మరాఠీ నాటకాలలో వేషాలువేస్తుండేది. చలనచిత్రాలలో నటించాలనే ఉత్సాహమామెకున్నను ఎవరూ ఆమె కట్టికడకాశాన్ని ఇవ్వలేదు. ఆమె యొక్క దృఢమైన పట్టుదలే ఆమెను పైకితేగలిగింది. 'భాయి' 'కంగన్' 'ఆజాది' మొదలగు ప్రముఖచిత్రాల్లో పాత్రలని వేసి కీర్తి ఆర్జించింది.

ఇప్పుడామె ఛైర్మన్ల్యాల్, అగర్‌వాల్, ధనవారిగారు స్థాపించిన కంపెనీలో నెలకు 4000 రూపాయలు సంపాదిస్తున్నది. శాంతాఆప్టే తప్పితే లీలాచిట్నీసకే ఇప్పుడు హెచ్చు వేతనం ముట్టుతున్నది.

★

## బాబురావుపటేలు దక్షిణయాత్ర

భారతఫిలిం జర్నలిస్టు సంఘాధ్యక్షుడు, ఫిలిం ఇండియా సంపాదకులైన బాబూరావుపటేలు ఫిబ్రవరి తే 20 ది మద్రాసువచ్చారు.

★

## గాంధీఫిలిం ఆంధ్రదేశానికి క్రొత్తయుగం

గాంధిమహాత్ముని వంటి లోకోత్తర నాయకుని సంస్మరణం స్వపతి. పరిపక్తి రుచి స్ఫూర్తి అనుకరణ చేస్తున్నారంటే. ఈ మహాపురుషుని చరితా సంస్మరణాలలో పులకితులు, మరిసిక్తదాలు రంగు తారతమ్యాలు లేనేలేవు. ఇట్టి దివ్యనాయకుని చరితం తెలుగులోగూడ చిత్రంగా తయారు చేసారంటే ఆంధ్రులు మురిసిపోదగిన విషయం. యీ చిత్రం ఆంధ్రరంగంమీదకు రాబోతున్నది. ఈ మూర్తి సందర్శనంలో, యీ మహోదాత్త చరితకీర్తి సంస్మరణంలో, ఆంధ్రలోకం ఒక మాటు గర్వమొందుతుంది.

రాబోతున్నది. ఆంధ్రులు వీక్షించండి.

---

## గ్రామోద్యోగులసమావేశం పేడూరుఫిర్కా

గత 9 తేది నైర గ్రామోద్యోగుల సంఘంవారు వనుకూరు గ్రామచావడిలో సమావేశమై యుద్ధములో విజయం చేకూరాలనీ, ఈసంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలనీ, సవరణ చేయుడలమకొన్న గ్రామోద్యోగియుల చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనీ, ప్రభుత్వంవారు యీచట్టం చేసేయడల అవసరచర్యలకు గ్రామోద్యోగియులు సిద్ధంగాఉండాలనీ, గ్రామోద్యోగియుల స్థానిక సంఘసభ్యులుగా ఉండుటకును, కంట్రాక్టుపనులు చేసుకొనుటకు అనుమతించాలని తీర్మానాల గావించిరి.

మరుసటి సమావేశము 24-3-1941 తేది ఆదివారం మధ్యాహ్నం 12 ఘంటలకు కోవూరులో బోర్డు హైస్కూలుపాఠశాలాధివనములో జరుపబడును గాన ఫిర్కా గ్రామోద్యోగులేగాక తాలూకావారుకూడా దయచేయప్రార్థన.

—ఒక విలేఖరి.

## నెల్లూరు బజారు ధరలు.

ధాన్యం

| | | | |
|---|---|---|---|
| మొలగొలుకులు పాతవి | పుట్టి 1-కి | | 95-0-0 |
| ,, | క్రొత్తవి | ,, | 78-0-0 |
| ఈశ్వరకోరలు | | ,, | 62-0-0 |
| సజ్జలు | | ,, | 80-0-0 |
| జొన్నలు | | ,, | 85-0-0 |
| రాగులు | | ,, | 70-0-0 |

పాతబియ్యం రు. 1-కి శేర్లు 5¼

కొత్తబియ్యం రు. 1-కి శేర్లు 5¾

క్రొత్తబియ్యం రు. 1-కి శేర్లు 7

ఉప్పుడుబియ్యం రు. 1-కి శేర్లు 7½

## గూడూరు వార్తలు

పొన్నలూరు పిచ్చిరాఘవరెడ్డిగారు తెలుగు వర్తక సంఘ విద్యాలయ రెడ్డిగారు ఖాదీకిపోను 250 రూపాయలు, రాష్ట్రపతికి 500 రూపాయలు విరాళమిచ్చారు.

★

శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు 14-2-41 తేదిన తమ క్రొత్త మేడలో గేహప్రవేశము సందర్భమున 1000 మంది హరిజనులకు భోజనాలతోటి భోజనాలు పెట్టించారు. రెడ్డిగారి సహృదయానికి మా అభినందనాలు.

4 తేదిరాత్రి గాజులపల్లి నారాయణరెడ్డిగారి డిపోలో కొంగారుబాబుగారి 900 రూపాయలు దొంగలు ఎత్తుకెళ్ళారు. ఇదివరలో కొలిమివాడ్ల పేట బదిలాయించింది.

★

గూడూరు తాలూకా బోర్డు అధ్యక్షులు శ్రీ వెంకయ్య, ప్రారంభోత్సవం గెజిటీరారాయి జరుపాలని తీర్మానించారట. కార్యనిర్వాహకులారా! మరి మీరు శ్రీమన్ పూర్వపుదివాలకు పోతున్నారే!

— పౌరుడు.

---

— ఫిబ్రవరీ 21 వ తేది విడుదల —




శ్రీమతులు సూర్యకుమారి, కన్నాంబ, నాగయ్య, రాజరత్నంగార్ల మృదుమధురగానంతో, పద్మావతిదేవిగారి వ్యాఖ్యానంతో సమకూర్చిన ప్రథమ హిందూ చారిత్రక చిత్రం

| | | |
|---|---|---|
| 21-2-41 | గుంటూరు | బాంబేయిటాకీస్ |
| | తెనాలి | సత్యనారాయణటాకీస్ |
| 22-2-41 | విశాఖపట్టణం | పూర్ణాథియేటర్ |
| 23-2-41 | భీమవరం | మహాలక్ష్మిటాకీస్ |
| 1-3-41 | రాజమండ్రి | జయాటాకీస్ |
| 1-3-41 | బెజవాడ | ?? |

ఈఫిల్ముతోపాటు ప్రస్తుతం జరుగుతున్న ఐరోపా సంగ్రామ చిత్రం తెలుగు వ్యాఖ్యలతో చూడుడు.

వివరములకు:

హేమలతా పిక్చర్సు.

గాంధీనగరం : : : బెజవాడ




# త్వరలో ఆంధ్రదేశంలో విడుదల కానున్నది

నటీనటులు:

కె. పుష్పవల్లి

సూరిబాబు

రామకృష్ణశాస్త్రి

సుందరమ్మ

పారుపల్లి సుబ్బారావు

ఇంకా సమ[illegible] తారాగణము

సుప్రసిద్ధ
సుందరం
స్టూడియోలో
తయారైంది

సంగీతము, సంభాషణలు:
కె. సుబ్బారావు

ఫొటోగ్రాఫీ:
ఆర్. ఎం. కృష్ణస్వామి

రికార్డింగ్:
కె. పి. ప్రసాద్

త్వరలో తయారుకానున్నవి:

బభ్రువాహన (తెలుగు)

మాయపిల్ల (తెలుగు)

డైరెక్షన్: ఆర్. యస్. ప్రకాశ్.

ఆంధ్రజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:

న్యూ టాకీ డిస్ట్రిబ్యూటర్సు, నెల్లూరు.

ఇతర వివరములకు:

ఆర్. యస్. పి. పిక్చర్సు
9, లేడీ దేశికాచారి రోడ్డు,
మైలాపూరు, మద్రాసు.

## సెన్ససు

జనాభా లెఖ్ఖలను గురించి అందరికీ హెచ్చరిక.

ప్రతి ఒక కుటుంబమున్నీ, స్త్రీనీ, బిడ్డనూ, ఒక పాంవాన్నగామే లెఖ్ఖపెట్టి ప్రతి వ్యక్తికీ సంబంధించిన జనాభా లెఖ్ఖ నిమిత్తమైన ప్రశ్నలకు జవాబులన్నీ యదార్థముగా వ్రాయించి పుంచడమే జనాభా లెఖ్ఖల ఉద్దేశ్యము. ప్రజలందరూ దీనికి సహాకారం నల్పవలెను. ఫిబ్రవరి నెలలో కనిపెట్టి కేంద్రాలలో ఏమనిషియైనను తాను జనాభా లెఖ్ఖలలో వ్రాయబడలేదని తెలిసికొనినవెంటనే గ్రామ లేక మునిసిపల్ ఉద్యోగస్థులకు అందగించి చెప్పవలెను......

—కె. హెచ్. ఎర్వైన్,

(జనాభా లెక్కల సూపరింటెండెంటు)

*

ఫిబ్రవరి 28-వ తారీఖు, మార్చి 1-వ తారీఖున జనాభా లెక్కల నిమిత్తమై సెలవు రోజులుగా సర్కారువారిచే ప్రకటితమైనవి.

---

## కృష్ణజిల్లా బోర్డు

జిల్లా బోర్డులోని 32 మంది కాంగ్రెసుసభ్యులు వద్దని చెప్పినా, 17 మంది జస్టిస్‌పక్ష సభ్యుల కోరికప్రకారమే బోర్డును రద్దుచేయడం అన్యాయమని రాబోవు ఎన్నికలలో తిరిగీ కాంగ్రెస్ వారికే సీట్లను గెల్పించవలసిందని ప్రభుత్వ సవాలుకు అదియే తగినసమాధానమనీ, కృష్ణజిల్లా కాంగ్రెసు వర్కర్సుల సమావేశం తీర్మానించింది.

ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి చింతకలుగచేయవచ్చునని డాక్టర్ పట్టాభిగారంటున్నారు.

మాజీబోర్డు అధ్యక్షుడు కె. లక్ష్మయ్యనాయుడుగారు గాంధీగారికి ఈవిధంగా తంతి పంపినారు. "బోర్డులోని కాంగ్రెస్ సభ్యుల వ్యవహారాలు చాలా శోచనీయంగా వున్నవి...

ఆచార్య కృపలానీగారు ఇక్కడికి రాకుండానే వెళ్ళారు. వెంటనే ఇందునుగురించి సక్రమ విచారణ జరిగించవలెను!"

---

## (10-పేజీ కొరవ) విటమినలు.

కీళ్లు నొప్పులుండును, చీలమండలము వాయును, చర్మముక్రింద రక్తముచేరి ఎర్రని దద్దులు బయలుదేరు వానికులకు స్కర్వీ అనువ్యాధి వచ్చును.

విటమిను D: యిది పాలు, వెన్న, నెయ్యి, గ్రుడ్లు చేపనూనె లందుకలదు. చర్మముమీద సూర్యరశ్మి తగిలినందువల్లకూడా విటమిను వృద్ధిపొందును. యీవిటమిను తక్కువగానుండు పదార్థములు అనగా కొవ్వులనూనెను ఎండలోపెట్టి కాగనిచ్చినచో యీవిటమిను సంప్రాప్తమగును. ఎండలో నిలబడి నూనెను శరీరమునకు మర్దనచేసినచో యీవిటమిను శరీరమందు ప్రవేశించును. యీవిటమిను తక్కువగు పిల్లల ఎముకలు మెత్తగానుండి దొడ్డికాళ్లు, వంకరచేతులు, సూచినవ్చును. పండ్లుగట్టిగా నుండవు. త్వరగా పాడైపోవును. యిది పండ్లను పెంచును.

E విటమిను: యిది మొలకెత్తిన ధాన్యమందు, పచ్చగింజలందు, కోడిగుడ్డుసొనయందు యెక్కువగా నుండును.

యిది దేహములోని అన్నిభాగములను సరిగానుండునట్లు చేయును. యిది ముఖ్యముగా సంతానవృద్ధికి తోడ్పడును.

---

## హిందూసభ విజ్ఞప్తి

అ. భా. హిందూ మహాసభవారు ఉత్తర్వు ననుసరించి నెల్లూరు పురజనులందరికీ ఈవిధంగా తెలియజేయుచున్నారు. ఫిబ్రవరి 15 మొదలు 28 వరకూ సర్కారువారు జనాభా లెక్కలు తయారుచేస్తున్నారు. హిందువులు దీని విషయమై శ్రద్ధవహించి తమ సంఖ్యను సక్రమముగా లెఖ్ఖకు వచ్చునట్లుచేయవలయును. యానాదీ, ఎరుకల, బండవారు మొదలైన అనాగరిక జాతులను హిందువులుగా లెఖ్ఖలో వ్రాయించవలెను. అట్లు చేయుట హిందూమైనారిటీల రాజకీయాభివృద్ధికి అత్యంత అవసరమైనకృషి. అని విశ్వసించి హిందువులందరూ ఇందుకై పూనుకోవలెను.

---

## నెల్లూరు జిల్లా L. I. M. వైద్య సంఘసభ.

పై సంఘసమావేశం తే 23.2.41 ది. మ॥ 2.30 గంటలకు జిల్లాబోర్డు సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సు ఆవరణంలో జరుగుతుంది. అందరు విచ్చేయ ప్రార్థన. సభలో ప్రతిపాదించబోవు తీర్మానములు మూడు రోజుల ముందుగా పంపబడవలెనని కోరుచున్నాను.

సూ: మీటింగు రోజున ఉద్యోగులైన వైద్యుల సెలవు కొరకు జిల్లాబోర్డు అధ్యక్షుని అనుమతి కోరబడును, ప్రత్యేకంగా కూడా ఉద్యోగులు అధ్యక్షులకు సెలవుచీటీ పంపుకొనేది.

బి. శ్రీహరిరావు,

కార్యదర్శి.

---

## హిందూమత సిద్ధాంతములు

తే 14.2.41 దీన పై విషయమును గూర్చి శ్రీమాన్ యస్. వెంకటాచార్యులవారు, వల్వేటి విశ్వనాథరావుగారి అధ్యక్షతన నెల్లూరు పురమందిరమున ఉపన్యసించిరి. వర్ధమాన సమాజం వారు సభను ఏర్పాటుచేసిరి.


# మాతృభాషా పజిల్సు (రిజిష్టర్డు) నెం. 8

బహుమానములు రు.1600 నరియు నర్సారావుపేటలో తయారుకాబడిన దోమతెరతో అమర్చిన క్యాంపుకాటు.




ముగింపు తేదీ 7—3—41

ఈపజిలులో పాల్గొను పోటీదారులయొక్క వరుస నెంబర్లు లాటరీవేసి అందులోవచ్చిన నెంబరుయొక్క పోటీదారునకు పై క్యాంపుకాటు బహూకరింపబడును.

| | |
|---|---|
| మొదటి బహుమానము | రు 1000 |
| రెండవ బహుమానము | రు 300 |
| మూడవ బహుమానము | రు 200 |
| మెరిట్ బహుమానములు | రు 100 |

ప్రవేశరుసుము చదరము 1-కి 0-4-0

5 చదరములు పంపువారికి 1 రూపాయి మాత్రమే

ఈ పజిలుతాలూకు కీ సొల్యూషను సీలువేసి బెజవాడ ఆంధ్రబ్యాంకులో డిపాజిట్టు చేయబడి యున్నది.

ఈపజిలులో ర, ఱ లకు భేదములేదు.

నిఘంటువులు:—శబ్దరత్నాకరము, శబ్దార్థచంద్రిక.

### ఆధారములు (అడ్డము)

1 ఆంధ్రుల మాతృభాష
4 బిడ్డలకు కడుపునకు వేయునది
6 పట్టణము
8 భార్య
9 నీరు బయటకువెళ్లుటకు ఏర్పరచి కట్టిన కట్టడము
10 రోజురోజుకు ప్రపంచకము తీవ్రమైనదీనిని చెందు
11 మిక్కిలి కామము కలవాడు [చున్నది
13 స్వలాభిలాషలు యుక్తాయుక్త విచక్షణచేయక పజిల్ సంస్థలవిూద ఎట్టిదీన్నైనను పెట్టుటకు వెరువరు
15 సోదరి
16 కటికవాడు
18 ఉన్నతప్రదేశము
20 చలికత్తె
22 పదమున్నర ఘడియల కాలము
23 తక్కువస్థితిలోనుండి ఎక్కువస్థితిలోనికి రాగానే కొందరికది ఏర్పడుతుంది
24 అయుధము

### ఆధారములు (నిలువు)

1 ఒకరంగు
2 అశ్వము
3 తిథులలో నొకటి
4 కూరలలో వుపయోగించుకొనునవి
5 సంతోషము
7 ధ్వని
8 సాధారణముగా యిదిలేని మానవుడుండడు
9 సూర్యుడుదయించు వైపు
10 పూలతో అమర్చినది
11 రాజదర్శనార్థము వెళ్లునపుడు తీసుకొని పోబడునది
12 సీతాఫలంపు
14 ముత్తియముయొక్క రూపాంతరము
15 తల్లి
17 పురుషులకన్నా స్త్రీలకు యిది ఎక్కువఅని కొందరి అభిప్రాయము
19 అర్థము (అరవంతు)
21 దిక్కు

మా పజిలు నెం 7 కీ సొల్యూషను, బహుమతులు పొందినవారిపేర్లు, పజిలు నెం 8 మా సంపాదీయము మాతృవాణియందు 15—2—41 న ప్రచురింపబడినవి. వ్యాసకర్తలు వ్యాసములు పంపిన మా మాతృవాణిలో ప్రచురింపబడి తగువిధముల బహూకరింపబడును. అన్నిచోట్ల "మా ....." కి ఏజంట్లు కావలెను. కూపన్లకు, నిబంధనలకు, మాతృవాణి సంచికకు వ్రాయవలసిన వివరములకు:—

మాతృభాషా పజిల్సు (రిజిష్టర్డు)

బెజవాడ.

1941 ఫిబ్రవరి 1 తేదీనుండి

# నరూసాస్

## క్రొత్త సీజన్ ప్రారంభం.

రాకాఫీ, పీబెర్రీ, ఎక్స్ట్రాబోల్డ్ చిల్లరిగా, ప్రత్యేక సీజన్ రేట్ల ప్రకారం అమ్మబడును. **3** పౌన్లు, **7** పౌన్లు సంచులు పేపరు పేకెట్లలో దొరకును.

మాకు నేరుగా వ్రాసిగానీ, లేక మా కంపెనీ బ్రాంచీలవద్దగాని, విచారించి, ఈసారి కాఫీ కొనుగోలు చేయండి.

మా బ్రాంచీలుండే స్థలాలు:—

చెన్నపట్నం (10 బ్రాంచీలున్నవి) - సేలం - తిరుచినాపల్లి - బెంగుళూరు - మధుర - కోయం బుత్తూరు - కడలూరు - చిదంబరం - తంజావూరు పుదుచ్చేరి - వేలూరు - మాయవరం - ట్రిచ్చూరు - పాల్ఘాట్ - ఎర్నాకులం - నెల్లూరు - రాజమండ్రీ - బెజవాడ - తిరునల్వేలి - నాగర్ కోయిల్ - ట్రివాండ్రం - కాలికట్ - కాకినాడ - నాగపూర్ —

నరూసాస్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ,
సేలం.








***SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0***

జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44



పూర్వపుధర రు. 8. ప్రస్తుతధర రు. 3-12-0. స్విడ్జర్ లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిమిషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను అనేకవేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co ,**
*Direct Importers* POST BOX No. 68 MADRAS.



నెల్లూరు జిల్లా

# కోఆపరేటివ్ బ్యాంక్ (లిమిటెడ్.,)

నెం. **2523**

స్థాపితము — 1918. నెల్లూరు, బ్రాంచి: కావలి.

అధ్యక్షులు:

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (జమీందారు)

సీజను డిపాజిట్లు రూ 1000-0-0 లు, అంతకు పైబడిన మొత్తము 6 మాసములు వాయిదాకు నూటికి సంవత్సరము 1-కి రూ 2-8-0 ల వడ్డీ చొప్పున హెడ్డాఫీసులోను, కావలి బ్రాంచిలోను తీసుకొనబడును.

వివరములకు బ్యాంకి సెక్రెటరీ నెల్లూరికి గాని, లేక బ్రాంచి మేనేజరు కావలికి గాని వ్రాయవలెను—

నెల్లూరు
7—12—40

ఐం. కృష్ణారావు,
సెక్రెటరీ.



నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




# అమృతాంజనము





## తామరమందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును



# PARALYSIS CURE



# నానవ్వేతత్వం!!



## గ్రామాధికారీ!

నానాటకానికొచ్చావ్! సగందాకా చూశావ్! రక్తి కట్టే భాగమంతా చివరుంటే, నీ పేరూ, నీమిత్రబృందంపేర్లూ ఎత్తేనని, మధ్యలోనే పలాయన మంత్రం పఠించి, అపవాదు కల్పించడంతో ఆగక, ఉఱుములూ, మెఱుపులూనా ??

చెరపకురా చెడేవన్నారు, పెద్దలు. అకటా వికటపు పనులు చేసేది, నీసాయంతో నీ మిత్రులు. పైగా నీ పై బడ పోనివ్వక, అందర్నీ కూడగట్టుకుని మఠానికి ఫిర్యాదుచేసి నాకు బహిష్కారం వేయిస్తావ్?? నిన్ను, నీమద్దత్తుగాళ్లను శంకరగిరి మాన్యాలు పట్టిస్తాను, చూడు!

ఇట్లు
— సత్యతత్వోద్ధారకు తెనాలిరామ

## మార్చి

మొదటి వారంలో
వస్తున్నా →

రాబోయే మా రెండు
హాస్యచిత్రాలు

**సినిమాశెట్టి** | **మీసాలరెడ్డి**

డైరెక్టరు :
H. M. రెడ్డి

## రోహిణీవారి సృష్టి!!

Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore.